**RS 54014/RS 55014**

THREE YEAR B.Com. (General)/B.Com. (Comp.) (CBCS) DEGREE EXAMINATION, JUNE/JULY 2023.

FIFTH SEMESTER

COST ACCOUNTING

(W.e.f. 2015-16 Admitted batch)

Time : Three hours | Maximum : 75 marks

(No additional sheet will be supplied)

---

SECTION A — (5 × 5 = 25 marks)

Answer any FIVE questions.

Each question carries 5 marks.

ఏవేని ఐదు ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

ప్రతి ప్రశ్నకు 5 మార్కులు.

1. Features of cost accounting.
   వ్యయ గణకశాస్త్రము యొక్క లక్షణాలు.

2. Classification of costs.
   వ్యయాల వర్గీకరణ.

3. Advantages of FIFO method.
   FIFO పద్ధతి యొక్క ప్రయోజనాలు.

4. ABC analysis.
   ABC విశ్లేషణ.

5. Time rate system and Piece rate system.
   కాలాన్ని బట్టి వేతనము మరియు పీసు రేటు పద్ధతి.

6. Labour incentives.
   శ్రామిక ప్రోత్సాహకాలు.

7. Job costing Vs Contract costing.
   జాబ్ కాస్టింగ్ Vs కాంట్రాక్టు కాస్టింగ్.

8. Work-certified.
   ధృవీకరించిన పని.

9. Uses of Break-even analysis.
   బ్రేక్-ఈవెన్ బిందువు యొక్క ఉపయోగాలు.

10. P/V Ratio.
    P/V నిష్పత్తి.

SECTION B — (5 × 10 = 50 marks)

Answer ALL questions. Each question carries 10 marks.

అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము. ప్రతి ప్రశ్నకు 10 మార్కులు.

11. What are the advantages and limitations of cost accounting?

వ్యయ గణకశాస్త్రము యొక్క ప్రయోజనాలు మరియు పరిమితులు ఏవి?

Or

12. From the following particulars prepare cost sheet.

| | Rs. |
|---|---|
| Opening stock of raw materials | 4,000 |
| Opening stock of finished goods | 8,000 |
| Closing stock of raw materials | 6,000 |
| Closing stock of finished goods | 2,000 |
| Purchases of raw materials | 24,000 |
| Wages | 10,000 |
| Sales | 65,000 |
| Factory overheads | 7,750 |
| Office over heads | 6,100 |

క్రింది వివరాలతో వ్యయ నివేదికను తయారు చేయుము:

| | రూ. |
|---|---|
| ముడి పదార్థాల ప్రారంభ నిల్వ | 4,000 |
| తయారైన సరుకు ప్రారంభ నిల్వ | 8,000 |
| ముడి పదార్థాల ముగింపు నిల్వ | 6,000 |
| తయారైన సరుకు ముగింపు నిల్వ | 2,000 |
| ముడి పదార్థాల కొనుగోలు | 24,000 |
| వేతనాలు | 10,000 |
| అమ్మకాలు | 65,000 |
| ఫ్యాక్టరీ ఓవర్‌హెడ్లు | 7,750 |
| ఆఫీసు ఓవర్‌హెడ్లు | 6,100 |

13. The details of purchase and issue of certain material are given below. Prepare stores ledger account under LIFO.

| Purchases | | Issues | |
|---|---|---|---|
| 4.1.2022 | 500 units @ Rs.3 per unit | 7.1.2022 | 300 units |
| 6.1.2022 | 700 units @ Rs.3.10 per unit | 12.1.2022 | 700 units |
| 18.1.2022 | 400 units @ Rs.3.20 per unit | 19.1.2022 | 200 units |
| 20.1.2022 | 800 units @ Rs.3.30 per unit | 24.1.2022 | 400 units |

ఒక మెటీరియల్‌కు సంబంధించిన ఇవ్వబడి కొనుగోళ్ళు మరియు అమ్మకాలు క్రింది ఇవ్వడమైనది. LIFO పద్ధతి ప్రకారం స్టోర్స్ అవర్జా ఖాతాను తయారు చేయుము.

| | కొనుగోళ్ళు | | జారీలు |
|---|---|---|---|
| 4.1.2022 | 500 యూనిట్లు, యూనిట్ రూ.3 చొప్పున | 7.1.2022 | 300 యూనిట్లు |
| 6.1.2022 | 700 యూనిట్లు, యూనిట్ రూ.3.10 చొప్పున | 12.1.2022 | 700 యూనిట్లు |
| 18.1.2022 | 400 యూనిట్లు, యూనిట్ రూ.3.20 చొప్పున | 19.1.2022 | 200 యూనిట్లు |
| 20.1.2022 | 800 యూనిట్లు, యూనిట్ రూ.3.30 చొప్పున | 24.1.2022 | 400 యూనిట్లు |

Or

14. Prepare a stores ledger under FIFO method for the months March 2022 and April 2022, with the following information:

| | |
|---|---|
| March 1st | Opening stock 200 units @ Rs.4.50 per unit |
| March 10th | Purchased 300 units @ Rs.4.75 per unit |
| March 18th | Issued 150 units |
| March 26th | Purchased 150 units @ Rs.5.00 per unit |
| March 31st | Issued 200 units |
| April 10th | Issued 150 units |
| April 20th | Purchased 100 units @ Rs.4.80 per unit |
| April 30th | Issued 150 units |

క్రింది సమాచారంతో మార్చ్ 2022 మరియు ఏప్రిల్ 2022 నెలలకు FIFO పద్ధతి ప్రకారం స్టోర్స్ అవర్జా ఖాతాను తయారు చేయుము.

| | |
|---|---|
| మార్చ్ 1 | ప్రారంభ సరుకు 200 యూనిట్లు, యూనిట్ రూ.4.50 చొప్పున |
| మార్చ్ 10 | కొనుగోళ్ళు 300 యూనిట్లు, యూనిట్ రూ.4.75 చొప్పున |
| మార్చ్ 18 | జారీలు 150 యూనిట్లు |
| మార్చ్ 26 | కొనుగోళ్ళు 150 యూనిట్లు, యూనిట్ రూ.5.00 చొప్పున |
| మార్చ్ 31 | జారీలు 200 యూనిట్లు |
| ఏప్రిల్ 10 | జారీలు 150 యూనిట్లు |
| ఏప్రిల్ 20 | కొనుగోళ్ళు 100 యూనిట్లు, యూనిట్ రూ.4.80 చొప్పున |
| ఏప్రిల్ 30 | జారీలు 150 యూనిట్లు |

15. Worker Praveen produced 300 goods in the first week of April. He will get guaranteed wage of Rs.4 per hour for 48 hours week. Time allowed to produce one piece is 10 minutes and the incentive of 20% increase on time is allowed. Calculate gross wages of worker Praveen under the following methods.

(a) At the rate of guaranteed wages per week.

(b) Rowan premium bonus plan and

(c) Halsey premium bonus plan.

ప్రవీణ్ అనే కార్మికుడు ఏప్రిల్ నెలలో ఒక వారం 300 యూనిట్లు ఉత్పత్తి చేశాడు. 48 గంటల వారానికి గంటకు రూ.4 చొప్పున ఖచ్చితమైన (గ్యారంటీ) వేతనం పొందగలడు. ఒక యూనిట్‌ను ఉత్పత్తి చేయడానికి అనుమతించిన కాలము 10 నిమిషాలు మరియు అనుమతించిన కాలము పై 20% ను ప్రోత్సాహం క్రింద ఇస్తారు. ప్రవీణ్ యొక్క స్థూల వేతనాన్ని క్రింది పద్ధతులలో కనుగొనుము.

(a) వారానికి గ్యారంటీ వేతన రేటు ప్రకారం,

(b) రోవన్ ప్రీమియం పథకం మరియు

(c) హాల్సే ప్రీమియం పథకం

Or

16. Three workers A, B and C are working in a factory. The following are the particulars relating to them:

Normal rate per hour Rs.4

Standard output per hour is 4 units

In a 44 hours week, the production of the workers is as follows:

A – 140 units, B – 160 units and C – 240 units

Calculate the total earnings under

(a) Taylor's differential piece rate system and

(b) Merrick's differential piece rate system

ఒక ఫ్యాక్టరీలో A, B మరియు C అనే ముగ్గురు కార్మికులు పనిచేస్తున్నారు. వారికి సంబంధించిన వివరాలు క్రింది విధంగా ఉన్నవి.

సాధారణ రేటు – గంటకు రూ.4

ప్రామాణిక ఉత్పత్తి – గంటకు 4 యూనిట్లు

44 గంటల ఒక వారంలో కార్మికుల ఉత్పత్తి క్రింది విధంగా ఉన్నవి :

A – 140 యూనిట్లు, B – 160 యూనిట్లు మరియు C – 240 యూనిట్లు

మొత్తం వేతనాలను

(a) టేలర్ భేదాత్మక పీసు రేటు పద్ధతి మరియు

(b) మెర్రిక్ భేదాత్మక పీసు రేటు పద్ధతి ప్రకారం లెక్కించుము.

17. The information given below has been taken from the cost records of an engineering work in respect of Job No.999

Materials used Rs.4,010

Direct Wages:

Dept. X — 60 hours @ Rs.3 per hour

Dept. Y — 40 hours @ Rs.2 per hour

Dept. Z — 20 hours @ Rs.5 per hour

Variable over heads

Dept. X — Rs.5,000 for 5,000 labour hours

Dept. Y — Rs.3,000 for 1,500 labour hours

Dept. Z — Rs.2,000 for 500 labour hours

Fixed overheads estimated at Rs.20,000 for 10,000 normal working hours.

You are required to calculate the cost of job No.999 and calculate the price to give the profit of 33 1/3 % on selling price.

ఒక ఇంజనీరింగ్ వర్క్స్ యొక్క జాబ్ 999 కు చెందిన వివరాలు, కాస్ట్ రికార్డుల నుండి సేకరించినవి క్రింది విధంగా ఉన్నవి.

వినియోగించిన మెటీరియల్స్ – రూ.4,010

ప్రత్యక్ష వేతనాలు:

విభాగము X — 60 గంటలు, గంటకు రూ.3

విభాగము Y — 40 గంటలు, గంటకు రూ.2

విభాగము Z — 20 గంటలు, గంటకు రూ.5

చర ఓవర్ హెడ్స్:

విభాగము X — 5,000 గంటలకు రూ.5,000

విభాగము Y — 1,500 గంటలకు రూ. 3,000

విభాగము Z — 500 గంటలకు రూ. 2,000

స్థిర ఓవర్ హెడ్లు 10,000 గంటలకు రూ.20,000లుగా అంచనా వేయడమైనది.

జాబ్ 999 యొక్క వ్యయాన్ని లెక్కించి, అమ్మకపు ధర పై 33 1/3 % లాభాన్ని లెక్కించుము.

Or

18. Rama Construction Ltd have obtained a contract for construction of bridge. The value of the contract is Rs.12,00,000 and the work commenced on 1st January 2022. The following details are shown in their books for the year ended 31st December 2022.

| Particulars | Rs. |
|---|---|
| Plant purchased | 60,000 |
| Wages paid | 3,40,000 |
| Materials issued to site | 3,36,000 |
| General overheads apportioned | 32,000 |
| Direct expenses | 8,000 |
| Wages accrued as on 31-12-2022 | 2,800 |
| Material at site as on 31-12-2022 | 4,000 |
| Direct expenses accrued as on 31-12-2022 | 1,200 |
| Work not yet certified | 14,000 |
| Cash received being 80% of work certified | 6,00,000 |

Life of plant purchased is 5 years and scrap value nil. Prepare contract account

రామా కన్స్ట్రక్షన్ లిమిటెడ్ వారు ఒక బ్రిడ్జి నిర్మాణానికి కాంట్రాక్టును పొందినది. కాంట్రాక్టు విలువ రూ.12,00,000 మరియు జనవరి 1, 2022 నుండి పని ప్రారంభమైనది. 31 డిసెంబర్ 2022 తో అంతమయ్యే సంవత్సరానికి వారి పుస్తకాలు క్రింది సమాచారాన్ని చూపుతున్నవి.

| వివరాలు | రూ. |
|---|---|
| ప్లాంటు కొనుగోలు | 60,000 |
| చెల్లించిన వేతనాలు | 3,40,000 |
| స్థలం వద్ద మెటీరియల్స్ | 3,36,000 |
| పంపిణీ చేసిన సాధారణ ఓవర్ హెడ్లు | 32,000 |
| ప్రత్యక్ష ఖర్చులు | 8,000 |
| 31-12-2022 న చెల్లించవలసిన వేతనాలు | 2,800 |
| 31-12-2022 న స్థలం వద్ద మెటీరియల్స్ | 4,000 |
| 31-12-2022 న చెల్లించవలసిన ప్రత్యక్ష ఖర్చులు | 1,200 |
| ధృవీకరించని పని | 14,000 |
| వచ్చిన నగదు – ధృవీకరించిన పనిలో 80% | 6,00,000 |

ప్లాంటు యొక్క జీవిత కాలము 5 సంవత్సరాలు మరియు తుక్కు విలువ లేదు. కాంట్రాక్టు ఖాతాను తయారు చేయుము.

19. Kaveri Limited provides the following trading results:

| Year | Sales | Profit |
|---|---|---|
| 2021 | 8,10,000 | 21,600 |
| 2022 | 10,26,000 | 64,800 |

You are required to calculate

(a) Fixed cost.

(b) Break-even point.

(c) Sales required to earn a desired profit of Rs.1,08,000

(d) Margin of safety at a profit of Rs.1,50,000

కావేరి లిమిటెడ్ వారు క్రింది వర్తకపు ఫలితాలను అందజేస్తున్నారు.

| సంవత్సరం | అమ్మకాలు | లాభం |
|---|---|---|
| 2021 | 8,10,000 | 21,600 |
| 2022 | 10,26,000 | 64,800 |

క్రింది వాటిని లెక్కించుము.

(a) స్థిర వ్యయం.

(b) లాభ నష్ట రహిత బిందువు.

(c) రూ.1,08,000 లు లాభమును పొందడానికి అవసరమైన అమ్మకాలు.

(d) లాభం రూ.1,50,000 లు ఉన్నప్పుడు రక్షణ అవధి.

Or

20. From the following data you are required to calculate

(a) Break even sales in Rupees.

(b) Break even sales in units.

(c) Margin of safety.

Fixed expenses Rs.1,00,000

Variable cost per unit

Direct material Rs.6

Direct labour Rs.3

Direct overheads – 100% of direct labour, Selling price per unit Rs.16

క్రింద ఇవ్వబడిన వివరాలతో

(a) బ్రేక్–ఈవెన్ అమ్మకాలు రూపాయలలో

(b) బ్రేక్–ఈవెన్ అమ్మకాలు యూనిట్లలో

(c) రక్షణ అవధులను లెక్కించుము.

స్థిర ఖర్చులు రూ.1,00,000

చర వ్యయం ఒక యూనిట్‌కు

ప్రత్యక్ష మెటీరియల్స్ రూ.6

ప్రత్యక్ష శ్రమ రూ.3

ప్రత్యక్ష ఓవర్ హెడ్లు – ప్రత్యక్ష శ్రమ పై 100%, ఒక యూనిట్ అమ్మకపు ధర రూ.16.

**(2 RS 54016)**

FOUR YEARS B.Com. (Hons) (CBCS) DEGREE EXAMINATION, JUNE/JULY 2023.

FIFTH SEMESTER

Commerce

Course-18A – MANAGEMENT ACCOUNTING AND PRACTICE

(w.e.f. 2015-16 Admitted batch)

Time : Three hours Maximum : 75 marks

(No additional sheet will be supplied)

---

SECTION A — (5 × 5 = 25 marks)

Answer any FIVE questions.

1. Management Accounting Principals.

2. Liquidity Ratios.

3. Concept of Working Capital.

4. Cash Flow Statement.

5. Objectives of Budgetary Control.

6. Cost Accounting.

7. Explain Any Two Components of Fund Flow Statement.

8. Fund from Operations.

9. Flexible Budget.

10. Limitations of Ratios.

SECTION B — (5 × 10 = 50 marks)

Answer any FIVE question from each unit.

11. What is management accounting? Explain its nature and significance.

Or

12. Distinguish between management accounting and financial accounting.

13. What is financial statement analysis? Explain different types of ratios.

Or

14. The following Trading and Profit and Loss Account of Fantasy Ltd. for the year 31-3-2019 is given below:

| Particular | Rs. | Particular | Rs. |
|---|---|---|---|
| To Opening Stock | 76,250 | By Sales | 5,00000 |
| Purchases | 3,15,250 | Closing stock | 98,500 |
| Carriage and Freight | 2,000 | | |
| Wages | 5,000 | | |
| Gross Profit b/d | 2,00,000 | | |
| | 5,98,500 | | 5,98,500 |
| To Administration expenses | 1,01,000 | By Gross Profit b/d | 2,00,000 |
| Selling and Dist. Expenses | 12,000 | Non-operating | |
| Non-operating expenses | 2,000 | Incomes: interest on | |
| Financial Expenses | 7,000 | Securities | 1,500 |
| Net Profit c/d | 84,000 | Dividend on shares | 3,750 |
| | | Profit on sale of shares | 750 |
| | 2,06,000 | | 2,06,000 |

Calculate:

(a) Gross Profit Ratio

(b) Expenses Ratio

(c) Operating Ratio

(d) Net Profit Ratio

(e) Operating (Net) Profit Ratio

(f) Stock Turnover Ratio.

15. From the following Balance sheet of William and Co. Ltd., you are required to prepare a Schedule of Changes in Working Capital and Statement of Sources and Application of Funds.

| Liabilities | 2002 Rs. | 2003 Rs. | Assets | 2002 Rs. | 2003 Rs. |
|---|---|---|---|---|---|
| Capital | 80,000 | 85,000 | Cash in hand | 4,000 | 9,000 |
| P and L A/c | 14,500 | 24,500 | Sundry debtors | 16,500 | 19,500 |
| Sundry creditors | 9,000 | 5,000 | Stock | 9,000 | 7,000 |
| Long term loans | – | 5,000 | Machinery | 24,000 | 34,000 |
| | | | Building | 50,000 | 50,000 |
| | 1,03,500 | 1,19,500 | | 1,03,500 | 1,19,500 |

Or

16. What is Fund Flow Statement? Explain its uses and advantages.

17. Differentiate between cash Flow Statement and Fund Flow Statement.

Or

18. Following are the balance sheets of Vijay and son:

| Liabilities | 1.1.2020 Rs. | 31.12.2020 Rs. | Assets | 1.1.2020 Rs. | 31.12.2020 Rs. |
|---|---|---|---|---|---|
| Creditors | 36,000 | 41,000 | Cash | 4,000 | 3,600 |
| Loan from Partner | – | 20,000 | Debtor | 35,000 | 38,400 |
| Loan from Bank | 30,000 | 25,000 | Stock | 25,000 | 22,000 |
| Capital | 1,48,000 | 1,49,000 | Land | 20,000 | 30,000 |
| | | | Building | 50,000 | 55,000 |
| | | | Machinery | 80,000 | 86,000 |
| | 2,14,000 | 2,35,000 | | 2,14,000 | 2,35,000 |

During the year Rs. 26,000 paid as dividend. The provision made for depreciation against machinery as on 1.1.2020 was Rs.27,000 and on 31.12.2020 Rs.36,000. Prepare a cash flow statement.

19. What is budget? Explain its classifications.

Or

20. Saurashtra Co. Ltd. wishes to arrange overdraft facilities with its bankers from the period August to October 2019 when it will be manufacturing mostly for stock. Prepare a cash budget for the above period from the following data given below

| | Sales Rs. | Purchases Rs. | Wages Rs. | Manufacutring Rs. | Office expenses Rs. | Selling expenses Rs. |
|---|---|---|---|---|---|---|
| June | 1,80,000 | 1,24,800 | 12,000 | 3,000 | 2,000 | 2,000 |
| July | 1,92,000 | 1,44,000 | 14,000 | 4,000 | 1,000 | 4,000 |
| August | 1,08,000 | 2,43,000 | 11,000 | 3,000 | 1,500 | 2,000 |
| September | 1,74,000 | 2,46,000 | 12,000 | 4,500 | 2,000 | 5,000 |
| October | 1,26,000 | 2,68,000 | 15,000 | 5,000 | 2,500 | 4,000 |
| November | 1,40,000 | 2,80,000 | 17,000 | 5,500 | 3,000 | 4,500 |
| December | 1,60,000 | 3,00,000 | 18,000 | 6,000 | 3,000 | 5,000 |

Additional Information:

(a) Cash on hand 1-08-2010 Rs.25,000.

(b) 50% of credit sales are realized in the month following the sale and the remaining 50% in the second month following. Creditors are paid in the month following the month of purchase.

(c) Lag in payment of manufacturing expenses half month.

(d) Lag in payment of other expenses one month

**RS 54020/RS 55020**

THREE YEAR B.Com. (General) (CBCS) DEGREE EXAMINATION, JUNE/JULY 2023.

FIFTH SEMESTER

GOODS AND SERVICES TAX FUNDAMENTALS — I

(W.e.f. 2015-16 Admitted Batch)

Time : Three hours

Maximum : 75 marks

(No additional sheet will be supplied)

---

## SECTION A — (5 × 5 = 25 marks)

Answer any FIVE questions.

Each question carries 5 marks.

ఏవేని ఐదు ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

ప్రతి ప్రశ్నకు 5 మార్కులు.

1. What is GST?
   GST అనగా నేమి?

2. What is GSTIN? Explain format.
   GSTIN అనగా నేమి? దాని సమగ్ర రూపాన్ని వివరింపుము.

3. Explain SGST and CGST.
   SGST మరియు CGST లను వివరింపుము.

4. Features of proposed Indian dual GST system.
   ప్రతిపాదిత భారతీయ ద్వంద్వ జీఎస్టీ వ్యవస్థ యొక్క లక్షణాలు.

5. Explain tax on petroleum products.
   పెట్రోలియం ఉత్పత్తులపై పన్ను విధానమును వివరింపుము.

6. What are the taxes subsumed under GST?
   GST వలన రద్దయిన వివిధ రకాల పరోక్ష పన్నులు ఏవి?

7. Explain the basic features of IGST model.
   IGST మోడల్ యొక్క మూల భావనలను వివరింపుము.

8. What are Inter-state supplies?
   అంతర్-రాష్ట్ర సరఫరాలు ఏవి?

9. What is value of supply?
   సరఫరా విలువ అనగానేమి?

10. Explain the cross utilization of input tax credit.
    ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ యొక్క క్రాస్ వినియోగాన్ని వివరించండి.

SECTION B — (5 × 10 = 50 marks)

Answer ALL questions.

Each question carries 10 marks.

అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

ప్రతి ప్రశ్నకు 10 మార్కులు.

11. Explain benefits of implementing of GST in India
భారతదేశంలో జీఎస్టీ అమలు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించండి.

Or

12. Explain various powers of GST council.
GST కౌన్సిల్ యొక్క వివిధ అధికారాలను వివరించండి.

13. Explain various principles and models of Canadian GST.
కెనడియన్ జీఎస్టీ యొక్క వివిధ సూత్రాలు మరియు నమూనాలను వివరించండి.

Or

14. What is Dual GST model? State features of proposed Indian Dual GST.
ద్వంద్వ జీఎస్టీ మోడల్ అంటే ఏమిటి? ప్రతిపాదిత భారతీయ ద్వంద్వ జీఎస్టీ యొక్క లక్షణాలను నిరూపించుము.

15. Explain taxes and duties outside the purview of GST.
GST పరిధికి వెలుపల ఉన్న పన్నులు మరియు సుంకాలను వివరించండి.

Or

16. Explain the treatment of tobacco and Alcohol products under GST Act
GST చట్టంలో పొగాకు మరియు ఆల్కహాల్ ఉత్పత్తుల పన్ను విధానము గురించి వివరింపుము.

17. How do you determine place of supply of goods under GST Act?
GST చట్టం ప్రకారం వస్తువుల సరఫరా స్థలాన్ని మీరు ఎలా నిర్ణయిస్తారు?

Or

18. What are Inter State Transactions of Goods and Services under GST Act.
GST చట్టం క్రింద వస్తువుల మరియు సేవలకు సంబంధించిన అంతర్-రాష్ట్ర వ్యవహారాలు ఏవి?

19. What is Input Tax Credit? Explain the manner of taking input tax credit.
ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ అంటే ఏమిటి? ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ తీసుకునే విధానాన్ని వివరించండి.

Or

20. What are the inclusions and exclusions in transaction value under GST Act?
జీఎస్టీ చట్టం కింద లావాదేవీ విలువలో చేర్పులు మరియు మినహాయింపులు ఏమిటి?

———————

**RS 55019/RS 54019**

THREE YEAR B.Com. (Gen)/B.Com. (Computer Applications) (CBCS) DEGREE EXAMINATION, JUNE/JULY 2023.

FIFTH SEMESTER

ADVANCED ACCOUNTING – I

(W.e.f. 2016-17 Admitted Batch)

Time : Three hours　　　　Maximum : 75 marks

(No additional sheet will be supplied)

---

SECTION A — (5 × 5 = 25 marks)

Answer any FIVE questions.

Each question carries 5 marks.

ఏవేని ఐదు ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

ప్రతి ప్రశ్నకు 5 మార్కులు.

1. Explain the features of Self Balancing System.
స్వయం సమాపీకృత విధానము యొక్క లక్షణాలు వివరింపుము.

2. Creditors ledger adjustment account.
ఋణదాతల ఆవర్జా సర్దుబాటు ఖాతా.

3. Land lord account.
భూస్వామి ఖాతా.

4. Minimum rent account.
కనీసపు అద్దె ఖాతా.

5. Deficiency account.
లోటు ఖాతా.

6. Classification of creditors.
ఋణదాతల వర్గీకరణ.

7. Fixed capital method.
స్థిర మూలధన పద్ధతి.

8. Profit and loss appropriation account
లాభ నష్టాల వినియోగిత ఖాతా.

9. What are the differences between dissolution of partnership and dissolution of firm?
భాగస్వామ్య రద్దు మరియు సంస్థ రద్దు మధ్యగల తేడాలు ఏవి?

10. Treatment of goodwill when the partner is retired
భాగస్తుడు విరమిస్తున్నప్పుడు గుడ్‌విల్ సర్దుబాటు.

SECTION B — (5 × 10 = 50 marks)

Answer ALL questions. Each question carries 10 marks.

అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము. ప్రతి ప్రశ్నకు 10 మార్కులు.

11. Prepare necessary adjustment accounts from the following transactions during the month on 31st January 2023.

| | Rs. |
|---|---|
| Debtors (1-1-2023) | 20,600 |
| Creditors (1-1-2023) | 11,500 |
| Credit sales | 40,300 |
| Credit purchases | 19,800 |
| Cash received from customers | 28,400 |
| Discount allowed to them | 1,400 |
| Bad debts | 700 |
| Bills receivable received | 9,600 |
| Customer charges | 150 |
| Bad debts recovered | 400 |
| Cash paid to suppliers | 15,000 |
| Bills payable | 6,100 |
| Discount received | 400 |

31 జనవరి 2023 నెలకు సంబంధించిన క్రింది వ్యవహారాలతో అవసరమైన సర్దుబాటు ఖాతాలను తయారు చేయుము.

| | రూ. |
|---|---|
| 1-1-2023 న ఋణగ్రస్తులు | 20,600 |
| 1-1-2023 న ఋణదాతలు | 11,500 |
| అరువు అమ్మకాలు | 40,300 |
| అరువు కొనుగోళ్ళు | 19,800 |
| ఖాతాదారుల నుండి వచ్చిన నగదు | 28,400 |
| వారికి అనుమతించిన డిస్కౌంట్ | 1,400 |
| రాని బాకీలు | 700 |
| వచ్చిన వసూలు బిల్లులు | 9,600 |
| ఖాతాదారులకు ఛార్జీలు | 150 |
| వసూలైన రాని బాకీలు | 400 |
| సరఫరాదారులకు నగదు చెల్లింపు | 15,000 |
| చెల్లింపు బిల్లులు | 6,100 |
| వచ్చిన డిస్కౌంట్ | 400 |

Or

12. Karunakar keeps his ledgers under self-balancing system. From the following particulars prepare Purchase Ledger Adjustment A/c in General Ledger and General Ledger Adjustment A/c in Purchase Ledger.

| Particulars | Rs. |
|---|---|
| Debtors (Cr.) (1-1-2022) | 90,200 |
| Creditors (Dr.) (1-1-2022) | 5,500 |
| Credit purchases | 2,45,200 |
| Cash paid to creditors | 1,60,000 |
| Bills payable accepted | 1,05,000 |
| Goods returned to creditors | 5,200 |
| Discount received | 5,400 |
| Creditors (Dr) (31-12-2022) | 6,800 |
| Transfer to debtors ledger | 5,000 |

కరుణాకర్ తన ఆవర్జాలను స్వయం సమాపీకృత పద్ధతిపై నిర్వహిస్తున్నాడు. క్రింది వివరాలతో సాధారణ ఆవర్జాలో కొనుగోలు ఆవర్జా సర్దుబాటు ఖాతా మరియు కొనుగోలు ఆవర్జాలో సాధారణ ఆవర్జా సర్దుబాటు ఖాతాను తయారు చేయుము.

| వివరాలు | రూ. |
|---|---|
| ఋణదాతలు (1-1-2022) | 90,200 |
| ఋణదాతలు (1-1-2022) | 5,500 |
| అరువు కొనుగోళ్ళు | 2,45,200 |
| ఋణదాతలకు చెల్లించిన నగదు | 1,60,000 |
| అంగీకరించిన చెల్లింపు బిల్లులు | 1,05,000 |
| ఋణదాతలకు సరుకు వాపసులు | 5,200 |
| వచ్చిన డిస్కౌంట్ | 5,400 |
| ఋణదాతలు (Dr) (31-12-2022) | 6,800 |
| ఋణగ్రస్తుల ఆవర్జాకు బదిలీ | 5,000 |

13. X had certain patent rights gave to Y on lease on the following terms:

(a) A royalty of Rs.4 per piece

(b) A minimum rent of Rs.20,000 per annum

(c) A right to recoupment of short workings during the two years following the short workings.

The number of pieces sold

Year ended 31st December 2019 – 4,000 pieces

Year ended 31st December 2020 – 4,500 pieces

Year ended 31st December 2021 – 5,400 pieces

Year ended 31st December 2022 – 6,500 pieces

Prepare necessary ledger accounts in the books of Y.

X కొన్ని పేటెంటు హక్కులను కలిగి ఉన్నాడు. వాటిని క్రింది షరతులతో Y కు లీజుకు ఇచ్చినాడు.

(a) ప్రతి పీసులు రాయల్టీ రూ.4

(b) కనీసపు అద్దె సంవత్సరానికి రూ.20,000.

(c) తరుగు మొత్తాలు ఏమైనా ఉన్నట్లయితే అవి ఏర్పడిన తరువాత రెండు సంవత్సరాలలో భర్తీ చేసుకునే హక్కు కలదు.

అమ్మిన పీసులు సంఖ్య:

31 డిసెంబర్ 2019 తో అంతమయ్యే సంవత్సరానికి – 4,000 పీసులు

31 డిసెంబర్ 2020 తో అంతమయ్యే సంవత్సరానికి – 4,500 పీసులు

31 డిసెంబర్ 2021 తో అంతమయ్యే సంవత్సరానికి – 5,400 పీసులు

31 డిసెంబర్ 2022 తో అంతమయ్యే సంవత్సరానికి – 6,500 పీసులు

Y పుస్తకాలలో అవసరమైన ఖాతాలు తయారు చేయుము.

Or

14. Neo Tiles Ltd leased land form Subramanyam at a minimum rent of Rs.50,000 per annum and a royalty of Re.1 per ton of coal raised, short workings to be recouped during the first four years. The coal raised in the first four years was as follows:

| Year | Production (tons) |
|---|---|
| 1 | 36,000 |
| 2 | 47,000 |
| 3 | 56,000 |
| 4 | 80,000 |

Prepare necessary ledger accounts in the books of Neo Tiles Ltd.

నియో టైల్స్ లిమిటెడ్ వారు సుబ్రమణ్యం నుండి సంవత్సరానికి రూ.50,000 కనీసపు అద్దె మరియు తీసిన ప్రతి టన్ను బొగ్గుకు రూ.1 ల రాయల్టీతో కౌలుకు తీసుకున్నారు. తరుగు మొత్తాలను మొదటి 4 సంవత్సరాలలో భర్తీ చేసుకోవచ్చును. మొదటి నాలుకు సంవత్సరాలలో వెలికి తీసిన బొగ్గు క్రింది విధంగా ఉన్నది.

| సంవత్సరం | ఉత్పత్తి (టన్నులు) |
|---|---|
| 1 | 36,000 |
| 2 | 47,000 |
| 3 | 56,000 |
| 4 | 80,000 |

నియో టైల్స్ లిమిటెడ్ పుస్తకాలలో అవసరమైన ఖాతాలను తయారు చేయుము.

15. A merchant became insolvent on 1-1-2020 on which date the assets of a merchant as shown by his books were Rs.75,000 and his liabilities were Rs.65,000. He filed insolvency petition and estimated his deficiency to be Rs.20,000. After making the above estimate, he found that the following items were not recorded in the books:

(a) Interest on his capital of Rs.25,000 @ 10% for one year.

(b) Amount due as wages Rs.300; as salaries Rs.600; as rates and taxes Rs.1,000; as rent Rs.500.

(c) A contingent liability for Rs.3,000 on bills discounted by him for Rs.10,000

(d) A loan of Rs.8,000 taken from a friend for the marriage of his daughter

Prepare his statement of affairs and deficiency account.

ఒక వర్తకుడు 1-1-2020 న దివాలా తీయగా అతని పుస్తకాలు రూ.75,000 ల ఆస్తులను మరియు రూ.65,000 ల అప్పులను చూపుతున్నవి. అతను దివాలా దరఖాస్తును వేసి రూ.20,000 లను లోటుగా అంచనా వేసినాడు. పై అంచనాలు వేసిన తరువాత పుస్తకాలను పరిశీలించగా క్రింది అంశాలు పుస్తకాలలో రికార్డు కాలేదు అని తెలిసినది.

(a) అతని మూలధనం రూ.25,000 లపై @ 10% చొప్పున ఒక సంవత్సరానికి.

(b) బకాయి ఉన్న వేతనాలు రూ.300; జీతాలు రూ.600; రేట్లు మరియు పన్నులు రూ.1,000; మరియు అద్దె రూ. 500.

(c) అతనిచే డిస్కౌంట్ చేయబడిన రూ.10,000 ల బిల్లులకు సంబంధించిన ఆగంతుక బాధ్యత రూ. 3,000

(d) కుమార్తె వివాహం కొరకు తన స్నేహితుని వద్ద తీసుకున్న ఋణం రూ.8,000 లు.

వ్యవహారాల నివేదికను మరియు లోటు ఖాతాను తయారు చేయుము.

Or

16. David became insolvent on 31-12-2022, on that day his financial position is as follows:

| | Rs. |
|---|---|
| Cash | 460 |
| Stock | 2,000 |
| Debtors (good) | 14,000 |
| Debtors (Doubtful) | 3,600 |
| Bad debts | 3,000 |
| Furniture | 1,128 |
| Investments | 1,000 |
| Unsecured creditors | 24,000 |
| Secured creditors | 5,000 |
| Value of securities held by secured creditors | 7,000 |
| Preferential creditors | 380 |
| Loan from wife | 2,000 |

Cash realized on stock was Rs.1,332, on furniture Rs.564, on investments Rs.1,000 and on doubtful debts Rs.1,200. David started business on 1-1-2020 with a capital of Rs.12,700. He got profits of Rs.11,108 during first two years and a Loss of Rs.5,000 in the third year. During these three years his drawings were Rs.18,000. Prepare statement of Affairs and Deficiency Account.

31-12-2022 న డేవిడ్ దివాలా తీసినాడు, ఆ తేదీన అతని ఆర్థిక పరిస్థితి క్రింది విధంగా ఉన్నది.

| | రూ. |
|---|---|
| నగదు | 460 |
| సరుకు | 2,000 |
| ఋణగ్రస్తులు (మంచివి) | 14,000 |
| ఋణగ్రస్తులు (సంశయాత్మకం) | 3,600 |
| రాని బాకీలు | 3,000 |
| ఫర్నీచర్ | 1,128 |
| పెట్టుబడులు | 1,000 |
| హామీ లేని ఋణదాతలు | 24,000 |
| హామీ గల ఋణదాతలు | 5,000 |

| | రూ. |
|---|---|
| హామీ గల ఋణదాతల వద్ద గల సెక్యూరిటీల విలువ | 7,000 |
| ఆధిక్యపు ఋణదాతలు | 380 |
| భార్య నుండి ఋణం | 2,000 |

సరుకు పై రూ.1,332, ఫర్నీచర్ పై రూ.564, పెట్టుబడులపై రూ.1,000 వసూలైనవి మరియు సంశయాత్మక బాకీలు రూ.1,200 డేవిడ్ 1-1-2020 న వ్యాపారాన్ని రూ.12,700 ల మూలధనంతో ప్రారంభించినాడు. అతను మొదటి రెండు సంవత్సరాలలో రూ.11,108 ల లాభాన్ని పొందినాడు మరియు మూడవ సంవత్సరంలో రూ. 5,000ల నష్టాన్ని పొందినాడు. మూడు సంవత్సరాలలో అతను రూ.18,000 లను సొంతానికి వాడుకున్నాడు. వ్యవహారాల నివేదికను మరియు లోటు ఖాతాను తయారు చేయుము.

17. The balance sheet of Ravi Sastry and Gavaskar carrying on business in partnership and sharing profits in proportions of 2/3 and 1/3 respectively stood as follows:

| Liabilities | Rs. | Assets | Rs. |
|---|---|---|---|
| Ravi Sastry's capital | 1,05,000 | Cash in hand | 4,000 |
| Gavaskar's capital | 75,000 | Stock | 50,000 |
| Creditors | 4,400 | Debtors | 38,000 |
| Bills payable | 5,600 | Furniture | 9,000 |
| | | Buildings | 89,000 |
| | 1,90,000 | | 1,90,000 |

They agreed to take Azharuddin into partnership and give him one fifth share of profits on the following terms:

(a) The goodwill of the firm is valued at Rs.70,000

(b) Azharuddin to bring his share of goodwill in cash which is retained in the business.

(c) Azharuddin has to bring Rs.70,000 as his capital

Prepare necessary ledger accounts and balance sheet

రవిశాస్త్రి మరియు గవాస్కర్‌లు భాగస్వామ్య సంస్థలో భాగస్తులు ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉన్నది. వారు లాభ నష్టాలను వరుసగా 2/3 మరియు 1/3 నిష్పత్తిలో పంచుకుంటున్నారు.

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| రవి శాస్త్రి మూలధనం | 1,05,000 | చేతిలో నగదు | 4,000 |
| గవాస్కర్ మూలధనం | 75,000 | సరుకు | 50,000 |
| ఋణదాతలు | 4,400 | ఋణగ్రస్తులు | 38,000 |
| చెల్లింపు బిల్లులు | 5,600 | ఫర్నీచర్ | 9,000 |
| | | భవనాలు | 89,000 |
| | 1,90,000 | | 1,90,000 |

వారు అజారుద్దీన్ కి లాభాలలో 1/5 వంతు వాటాను ఇచ్చి క్రింది షరతులతో భాగస్వామ్యంలోనికి చేర్చుకోవడానికి అంగీకరించారు.

(a) సంస్థ యొక్క గుడ్‌విల్ విలువ రూ.70,000.

(b) అజారుద్దీన్ తన వాటా గుడ్‌విల్‌ను నగదులో తీసుకువచ్చినాడు దానిని వ్యాపారంలోనే ఉంచడమైనది.

(c) అజారుద్దీన్ వాటా మూలధనంగా రూ.70,000 తీసుకురావాలి.

అవసరమైన ఖాతాలను మరియు ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయుము.

Or

18. A and B are partners in a firm sharing profits and losses as A 70% and B 30%. Their capitals as on 1st April 2021 stand as A Rs.25,000 and B Rs.20,000. The partners are allowed 5% per annum by way of interest on capitals. The drawings of partners during the year ended 31 March 2022 amounted to Rs.3,600 and Rs.2,500 respectively. The profit during the year, before charging interest on capital and annual salary of B at the rate of Rs.3,000 amounted to be Rs.40,000, 10% of this profit is to be kept in a reserve account. Show the partners capital accounts under fixed capital method and fluctuating capital method.

A మరియు B లు లాభనష్టాలను A 70% మరియు B 30% చొప్పున పంచుకుంటున్నారు. ఏప్రిల్ 1, 2021 న వారి మూలధనాలు A రూ.25,000 మరియు B రూ.20,000 లను కలిగి ఉన్నారు. భాగస్తుల మూలధనాలపై వడ్డీగా సంవత్సరానికి 5% అనుమతిస్తారు. 31 మార్చి 2022 తో అంతమయ్యే సంవత్సరంలో భాగస్తులు వరుసగా రూ.3,600లు మరియు రూ.2,500 లు సొంతానికి వాడుకున్నారు. మూలధనంపై వడ్డీ మరియు B కు వార్షిక జీతముగా రూ.3,000 లను తగ్గించడానికి ముందుగా ఆర్జించిన లాభం రూ.40,000. 10% లాభాన్ని రిజర్వుకు బదిలీ చేయాలి. స్థిర మూలధన పద్ధతి మరియు అస్థిర మూలధన పద్ధతుల ప్రకారం భాగస్తుల మూలధన ఖాతాలను చూపండి.

19. C, D and E were partners, sharing profits in the proportions of one-half, one-third and one-sixth respectively. The balance sheet of the firm on 31st December 2022 was as follows:

| Liabilities | Rs. | Assets | | Rs. |
|---|---|---|---|---|
| Creditors | 19,000 | Cash at bank | | 2,500 |
| Bills payable | 5,000 | Debtors | 16,000 | |
| Reserved fund | 12,000 | Less: Reserve | 500 | 15,500 |
| Capital accounts | | Stock | | 25,000 |
| C | 40,000 | Motor vans | | 8,000 |
| D | 30,000 | Plant and machinery | | 35,000 |
| E | 25,000 | Factory buildings | | 45,000 |
| | 1,31,000 | | | 1,31,000 |

D retires on that date subject to the following adjustments.

(a) The goodwill of the firm to be valued at Rs.18,000

(b) Plant to be depreciated by 10% and Motor Vans by 15%.

(c) Stock to be appreciated by 20% and buildings by 10%

(d) The reserve for doubtful debts to be increased by Rs.1,950.

Prepare necessary accounts and the balance sheet of the continuing partners as at 1st January 2023.

C, D మరియు E లు భాగస్తులు, లాభ నష్టాలను వరుసగా 1/2, 1/3 మరియు 1/6 పంచుకుంటున్నారు. 31 డిసెంబరు 2022 సంస్థ యొక్క ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉన్నది.

| అప్పులు | రూ. | ఆస్తులు | | రూ. |
|---|---|---|---|---|
| ఋణదాతలు | 19,000 | బ్యాంకులో నగదు | | 2,500 |
| చెల్లింపు బిల్లులు | 5,000 | ఋణగ్రస్తులు | 16,000 | |
| రిజర్వు నిధి | 12,000 | లీ : రిజర్వు | 500 | 15,500 |
| మూలధన ఖాతాలు: | | సరుకు | | 25,000 |
| C | 40,000 | మోటార్ వ్యాను | | 8,000 |
| D | 30,000 | ప్లాంటు యంత్రాలు | | 35,000 |
| E | 25,000 | ఫ్యాక్టరీ భవనాలు | | 45,000 |
| | 1,31,000 | | | 1,31,000 |

క్రింది సర్దుబాట్లతో D సంస్థ నుండి విరమించదలచినాడు.

(a) సంస్థ యొక్క గుడ్‌విల్ ను రూ.18,000 లుగా విలువ కట్టడమైనది.

(b) ప్లాంటు ను 10% చే మరియు మోటార్ వ్యాన్లు 15% చే తగ్గించాలి.

(c) సరుకును 20% మరియు భవనాలను 10% పెంచాలి.

(d) సంశయాత్మక బాకీల రిజర్వును రూ.1,950 ల చే పెంచాలి.

అవసరమైన ఖాతాలను తయారు చేసి జనవరి 1, 2023 న ఉన్న కొనసాగుతున్న భాగస్తుల యొక్క ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయుము.

Or

20. X, Y and Z are partners sharing profit and losses in the proportion of 5 : 3 : 2. They decide to dissolve the partnership firm on 1.1.2023 when the balance sheet is a noted below

| Liabilities | Rs. | Assets | Rs. |
|---|---|---|---|
| Sundry creditors | 1,82,000 | Cash balance | 18,000 |
| Capital accounts | | Sundry debtors | 1,52,000 |
| X | 3,30,000 | Stock | 60,000 |
| Y | 1,30,000 | Furniture | 10,000 |
| | | Plant and machinery | 2,90,000 |
| | | Land and buildings | 80,000 |
| | | Z's capital | 32,000 |
| | 6,42,000 | | 6,42,000 |

The assets realized: land and buildings Rs.1,00,000 plant and machinery Rs.2,50,000 sundry debtors Rs.1,21,000, stock Rs.47,000, furniture Rs.9,200. Expenses of dissolution Rs.3,600 Close the books of the firm.

X, Y మరియు Z లు భాగస్తులు లాభనష్టాలను 5 : 3 : 2 నిష్పత్తిలో పంచుకుంటున్నారు. 1.1.2023 న వారు భాగస్వామ్య సంస్థను రద్దు చేయదలచినారు. ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా గుర్తించడమైనది.

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| వివిధ ఋణదాతలు | 1,82,000 | నగదు నిల్వ | 18,000 |
| మూలధన ఖాతాలు | | వివిధ ఋణగ్రస్తులు | 1,52,000 |
| X | 3,30,000 | సరుకు | 60,000 |
| Y | 1,30,000 | ఫర్నీచర్ | 10,000 |
| | | ప్లాంటు యంత్రాలు | 2,90,000 |
| | | భూమి భవనాలు | 80,000 |
| | | Z మూలధనం | 32,000 |
| | 6,42,000 | | 6,42,000 |

ఆస్తుల వసూలు: భూమి భవనాలు రూ.1,00,000 , ప్లాంటు యంత్రాలు రూ.2,50,000, వివిధ ఋణగ్రస్తులు రూ.1,21,000, సరుకు రూ.47,000, ఫర్నీచర్ రూ.9,200 లు, పరిసమాప్తి ఖర్చులు రూ.3,600 సంస్థ పుస్తకాలను ముగించండి.

**2 RS 24005**

THREE YEAR B.Com. (CBCS) DEGREE EXAMINATION, JUNE/JULY 2023.

SECOND SEMESTER

General and Comp

Course – 2B : BUSINESS ECONOMICS

(w.e. from 2020 – 21 Admitted Batch)

Time : Three hours

Maximum : 75 marks

(No additional sheet will be supplied)

SECTION A — (5 × 5 = 25 marks)

Answer any FIVE of the following questions.

1. Write the meaning and definition f Business economics.

2. Demand curve.

3. Average variable costs.

4. Perfect competition.

5. Personal Income.

6. Limitations of Macro economics.

7. Differences between market price and Normal Price.

8. Price discrimination.

SECTION B — (5 × 10 = 50 marks)

Answer FIVE questions.

9. (a) Explain the nature and scope of Business economics.

Or

(b) Write the differences between Micro and Macro economics.

10. (a) What is meant by law of demand? What are the exceptions to law of demand.

Or

(b) What is price elasticity of demand? Explain types of price elasticity of demand.

11. (a) Write the three stages of production function through law of variable proportions.

Or

(b) Explain the Break even analysis.

12. (a) Define market? Explain the classification of markets.

Or

(b) What is Monopoly? Explain the features and types of Monopoly.

13. (a) Write about the concepts of National Income.

Or

(b) What are the methods of measuring National Income?

**2 RS 24004**

THREE YEAR B.Com (CBCS) DEGREE EXAMINATION, JUNE/JULY 2023.

SECOND SEMESTER

Computer Applications

FINANCIAL ACCOUNTING – I

(w.e. 2020-21 admitted batch)

Time : Three hours | Maximum : 75 marks

(No additional sheet will be supplied)

---

SECTION A — (5 × 5 = 25 marks)

Answer any FIVE of the following questions.

1. Depreciation

2. Provision for Bad and Doubtful debts

3. Features of Bill

4. Explain Normal and Abnormal Loss

5. Difference between Joint Venture and Consignment

6. Govind Brothers purchased a Machinery on Jan. 1, 2006 at Rs.7,200. The scrap value in ten years time is expected to be Rs. 1,700. If depreciation is written off by equal installments on Dec.31 every year, show the machine account for the first three years.

7. Types of Provisions.

8. Delcredere commission

SECTION B — (5 × 10 = 50 marks)

Answer FIVE questions.

9. (a) Explain different methods of Charging Depreciation.

Or

(b) Dinakar purchased machinery for Rs.47,000 and spent Rs. 3,000 for installation on 01-04-2015. On 1st July 2016 he purchased another machinery for Rs.30,000. On 30-June-2017 he sold the machinery purchased on 1st April 2015 for Rs.35,000 and purchased another machinery for Rs. 40,000. He depreciates machinery at 10% on reducing balance method and closes his books on 31 Dec. every year. Show machinery account up to 31- Dec. 2017.

10. (a) On 1 January 2013, a reserve for doubtful debts account shows a credit balance of Rs. 16,000. The bad debts during the year amount to Rs.10,500. The debtors at December 31, 2013 are Rs. 3,00,000 and at 5% reserve for doubtful debts is required to be maintained. The bad debts in 2014 amount to Rs.16,250. On December 31, 2014 the debtors are Rs. 3,00,000 and a 5% Reserve for doubtful debt is required to be kept. The bad debts in 2015 amount to Rs. 4,500 On December 31, 2015 the debtors are Rs. 1,45,000 and 5% reserve for doubtful debts is to be maintained.

Pass journal entries and open Bad debt account and Reserve for Doubtful debts account for all the three years.

Or

(b) The following are the details from the books of a firm.

Balance in reserve for doubtful debts on 1.1.2013 Rs.6,800.

Bad debts written off in the year Rs.4,200.

Sundry debtors on 31.12.2013 Rs.80,000.

Actual bad debts Rs.2,400. Create 5% reserve on sundry debtors. Prepare bad debts a/c, reserve for bad debts a/c and profit and loss a/c.

11. (a) On 1-3-2015 Dharma purchased goods worth of Rs.5,000 from Bhima for which he accepted a 3 months bill. On 3-3-2015 Bhima endorsed the bill to Arjuna in payment of his debt. Three days later Arjuna endorsed it to Nakula. On 1-4-2015 Nakula purchased Rs.5,000 goods from Sahadeva on credit for which he endorsed bill received from Arjuna to Sahadeva. On the date Dharma failed to meet his acceptance. Pass necessary journal entries in the books of all the parties.

Or

(b) On 1st January, 2015 David accepted a three months bill for Rs.2,000 drawn on him by Raju for latter's benefit. Raju discounted the bill on 4th January @ 6% per annum and at maturity sent David a cheque for Rs.2,000 in order to enable him to honour the bill. David duly honored his acceptance. Pass journal entries in the books of Raju and David.

12. (a) On 1st July, 2003 P & Co., sends 500 cases of medicines to Ravi on consignment basis. The cost of each case was Rs.1,000. P & Co., incurred the following expenses on the consignment Rs.1,000 on railway freight and Rs.500 on insurance.

400 cases were sold by Ravi uniformly at Rs.2,000 per case. Out of these 20 cases were sold to a party on credit and this transaction ultimately proved bad. The expenses of Ravi amounted to Rs.2,500. He sent an account sales on 31-12-2003 which revealed that he charged 5% ordinary commission and 10% as delcredere commission. He sent a bank draft for the balance amount.

You are required to prepare consignment account, Ravi's account in the banks of P & Co.

Or

(b) Radha of Vijayawada consigned 2,000 cases of Apples to Malathi of Eluru @Rs.300 each. Radha paid freight Rs.2,000. During transit 200 cases were totally damaged. Malathi took delivery of the remaining cases and paid Rs. 30,000 towards clearing charges to godown. Malathi sent a bank draft to Radha for Rs.15,000 as advance and later sent account sales showing that Rs.1,600 cases were sold @Rs.440 each. Selling expenses incurred by Malathi amounted to Rs.5,000 she is entitled to commission of 10%. She settled has account by sending a demand draft to the balance amount. In the books of Radha prepare consignment account and Malathi account.

13. (a) Satyam and Sivam entered a Joint Venture to purchase and sell timber. Profits and losses were to be shared equally. Satyam financed the venture and Sivam undertook the sales. Sivam is entitled to a commission of 5% on the sale proceeds.

Satyam purchased goods to the value of Rs. 60,000. He also paid towards freight Rs. 1,600 and advanced Rs. 1,000 to Sivam to meet the expenses of Joint Venture. Sivam paid for carriage Rs. 200, rent Rs. 400 and sundries Rs. 100. Sales made by Sivam amount to Rs. 74,500.

It was agreed that Satyam should receive Rs. 3,400 as interest on his investment. The remaining stock of unsold goods were taken over by Sivam at an agreed valuation of Rs. 2700. Give journal entries and show Joint Venture Account in the books of Satyam.

Or

(b) Discuss Joint Ventures features and advantages.

**S 24013**

THREE YEAR B.Com. (CBCS) DEGREE EXAMINATION, JUNE/JULY 2023.

SECOND SEMESTER

BUSINESS ECONOMICS – II

(2015-16 Admitted Batch)

Time : Three hours | Maximum : 75 marks

(No additional sheet will be supplied)

---

SECTION A — (5 × 5 = 25 marks)

Answer any FIVE questions.

Each question carries 5 marks.

ఈ క్రింది వాటిలో ఐదింటికి సమాధానాలు రాయండి.

ప్రతి ప్రశ్నకు 5 మార్కులు.

1. Techniques of minimization of cost.

   వ్యయ కనిష్టీకరణకు గల మార్గాలు.

2. Production function.

   ఉత్పత్తి ఫలం.

3. What is meant by equilibrium price?

   సమతౌల్య ధర అనగా నేమి?

4. Explain the defects of monopoly.

   ఏకస్వామ్యం యొక్క లోపాలను వివరింపుము.

5. Describe the concept price rigidity.

   ధర నిలకడత్వ భావనను విపులీకరింపుము.

6. Write notes on characteristics of oligopoly.

   పరిమితస్వామ్యం లక్షణాలను గురించి వ్యాసము వ్రాయుము.

7. Explain the characteristics of fiscal deficit.

   ద్రవ్య లోటు యొక్క లక్షణాలను వివరింపుము.

8. Define socialism.

   సామ్యవాదంను నిర్వచింపుము.

9. Consequences of privatization.

ప్రైవేటీకరణ యొక్క సమస్యలు.

10. Explain the advantages of international trade.

అంతర్జాతీయ వర్తకం యొక్క ప్రయోజనాలను వివరించుము.

SECTION B — (5 × 10 = 50 marks)

Answer ALL questions.

Each question carries 10 marks.

అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

ప్రతి ప్రశ్నకు 10 మార్కులు.

11. Explain the Cobb-Douglas Production Function.

కబ్ డగ్లాస్ ఉత్పత్తి ప్రమేయంను వివరించుము.

Or

12. Describe the techniques of maximization of output.

ఉత్పత్తి గరిష్టీకరణకు గల పద్ధతులను వివరించుము.

13. What are the differences between perfect competition market and monopoly market?

పరిపూర్ణ పోటీ మార్కెట్ మరియు ఏకస్వామ్య మార్కెట్‌కు మధ్యగల తేడాలు ఏవి?

Or

14. Explain the Market structure and the characteristics of market.

మార్కెట్ స్వరూపాన్ని మరియు మార్కెట్ యొక్క లక్షణాలను వివరించుము.

15. What is meant by the monopolistic competition market? Explain its characteristics.

ఏకస్వామ్య పోటీ మార్కెట్ అనగా నేమి? దాని లక్షణాలను వివరించుము.

Or

16. How does the price is determined under the Oligopoly?

పరిమితస్వామ్యంలో ధరను ఏ విధంగా నిర్ధారిస్తారు?

17. Explain the characteristics of mixed economic system.

మిశ్రమ ఆర్థిక వ్యవస్థ యొక్క లక్షణాలను వివరించుము.

Or

18. What are the methods used to measure the national income?

జాతీయ ఆదాయ మదింపులో వినియోగించే పద్ధతులు ఏవి?

19. Describe the functions of WTO.

WTO యొక్క విధులను విపులీకరించుము.

Or

20. Explain the different phases involved in the trade cycles.

వర్తకపు చక్రాలు లేదా వ్యాపార చక్రాలలో గల వివిధ దశలను వివరించుము.

S 24011

THREE YEAR B.Com. (CBCS) DEGREE EXAMINATION, JUNE/JULY 2023.

SECOND SEMESTER

FUNDAMENTALS OF ACCOUNTING – II

(2015–16 Admitted Batch)

Time : Three hours

Maximum : 75 marks

(No additional sheet will be supplied)

---

PART A — (5 × 5 = 25 marks)

Answer any FIVE questions.

Each question carries 5 marks.

ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.

ప్రతి ప్రశ్నకు 5 మార్కులు.

1. Causes of Depreciation.

   తరుగుదలకు గల కారణాలు.

2. Advantages of straight line method.

   స్థిరవాయిదాల పద్ధతి యొక్క ప్రయోజనాలు.

3. Provisions for bad and doubtful debts.

   రాని సంశయాత్మక బాకీల ఏర్పాటు.

4. Provisions Vs Reserves.

   ఏర్పాట్లు మరియు రిజర్వులు.

5. Capital Expenditure Vs Revenue Expenditure.

   మూలధన వ్యయం మరియు రాబడి వ్యయం.

6. Define a Trading account and profit and loss account.

   వర్తకపు ఖాతా మరియు లాభనష్టాల ఖాతాలను నిర్వచించండి.

7. Features of consignment.

   కన్సైన్‌మెంట్ యొక్క లక్షణాలు.

8. Proforma Invoice Vs Account sales.

   ప్రో-ఫార్మా ఇన్వాయిస్ Vs అక్కౌంట్ సేల్స్.

9. Features of Joint venture.

ఉమ్మడి వ్యాపారం యొక్క లక్షణాలు.

10. Differences between joint venture and consignment.

ఉమ్మడి వ్యాపారం మరియు కన్‌సైన్‌మెంట్ మధ్యగల వ్యత్యాసాలు.

PART B — (5 × 10 = 50 marks)

Answer ALL questions.

Each question carries 10 marks.

అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

ప్రతి ప్రశ్నకు 10 మార్కులు.

11. On July 1, 2012 Granites Ltd, purchased second hand machine for Rs. 40,000 and reconditioned the same by spending Rs. 6,000. On January 1, 2013 a new machine was purchased for Rs. 24,000. On June 30, 2014 the machine purchased on January 1, 2013 was sold for Rs. 16,000 and another machine was installed at a lost of Rs. 30,000. The company writes off 10% on original cost every year on March 31. Show the machinery account update.

జూలై 1, 2012 గ్రానైట్స్ లిమిటెడ్ ఒక సెకండ్ హాండ్ యంత్రాన్ని రూ. 40,000 లకు కొని రూ: 6,000 లకు వెచ్చించి మంచి స్థితిలో పెట్టడం జరిగినది. జనవరి 1, 2013 న రూ. 24,000 లకు కొత్త యంత్రాన్ని కొనడం జరిగినది. జనవరి 1, 2013 న కొన్న యంత్రాన్ని జూన్ 30, 2014 న రూ. 16,000 లకు అమ్మి అదే రోజు రూ. 30,000 లకు మరొక యంత్రాన్ని స్థాపించడం జరిగింది.

ప్రతి సంవత్సరం మార్చి 31 న కంపెనీ ఆస్తి అసలు విలువ పై సంవత్సరానికి 10% చొప్పున తరుగుదల ఏర్పాటు చేస్తుంది. పై వ్యవహారాల ఆధారంలో యంత్రం ఖాతాను చూపండి.

Or

12. A firm purchases a 5 year's lease for Rs. 4,00,000 on 1st January 2015, it decides to write off depreciation on the annuity method, presuming the rate of interest to be 5% per annum. The annuity tables show that a sum of Rs. 92,390 should be written off every year. Show the lease account for five years. Calculations are to be made to the nearest rupee.

జనవరి 1, 2015 న ఒక కౌలును రూ. 4,00,000 లకు 5 సంవత్సరాలకు ఒక సంస్థ తీసుకొన్నది. తరుగుదలను వార్షిక పద్ధతిలో లెక్కకట్టి నిశ్చయించినారు. వడ్డీ రేటు సంవత్సరానికి 5% వార్షిక పట్టీల ప్రకారం ప్రతి సంవత్సరం రూ. 92,390 తరుగుదలగా ఏర్పాటు చేయాలి. కౌలు ఖాతాను 5 సంవత్సరాలకు చూపండి. అంకెలను దగ్గర రూపాయికి సర్దుబాటు చేయండి.

13. A Trader maintained a provision for Doubtful debts @ 5% a provision for discount @ 2% on debtors and a reserve for discount @ 2% on creditors which on 1st January, 2013. Stood at Rs. 1,500, Rs. 500 and Rs. 400 respectively. His balances on 31st December, 2013 and 2014 were as follows:

| Particulars | 31.12.2013 Rs. | 31.12.2014 Rs. |
|---|---|---|
| Bad debts written off | 1,800 | 300 |
| Discount allowed | 600 | 200 |
| Sundry Debtors | 20,000 | 6,000 |
| Discount received | 300 | 50 |
| Sundry creditors | 15,000 | 10,000 |

Show the necessary accounts in the ledger. Also how the items appear in the final accounts of each of three years.

ఒక వర్తకుడు రాని సంశయాత్మక బాకీల నిమిత్తం 5% ఋణగ్రస్తులపై మరియు 2% ఋణదాతలపై డిస్కౌంట్ నిధి నిమిత్తం 2% చొప్పున ప్రతి సం॥ ఏర్పాటు చేస్తాడు. 31, డిసెంబరు 2013 తో అంతమయ్యే క్రింది సంవత్సరాలకు ఆవర్జా నిల్వలు ఇలా ఉన్నాయి.

| వివరాలు | 31.12.2013 రూ. | 31.12.2014 రూ. |
|---|---|---|
| రద్దుపరచిన రానిబాకీలు | 1,800 | 300 |
| ఇచ్చిన డిస్కౌంట్ | 600 | 200 |
| వివిధ ఋణగ్రస్తులు | 20,000 | 6,000 |
| వచ్చిన డిస్కౌంట్ | 300 | 50 |
| వివిధ ఋణదాతలు | 15,000 | 10,000 |

1 జనవరి 2013 తేదీన నిల్వలు – రాని సంశయాత్మక బాకీలకు ఏర్పాటు రూ. 1,500, ఋణగ్రస్తులపై డిస్కౌంట్ నిధి ఏర్పాటు రూ. 500 మరియు ఋణదాతలపై డిస్కౌంట్ నిధికి ఏర్పాటు రూ. 400.

అవసరమైన ఆవర్జా ఖాతాలు వర్తకుని పుస్తకాలలో 2013 మరియు 2014 సం॥లకు చూపండి.

Or

14. Shri Gupta provided Rs. 10,000 as reserve for repairs renewals every year. The actual expenses incurred by him for repairs and renewals in 2012 Rs. 5,000, in 2013, Rs. 8,000 and in 2014, Rs. 12,000. You are required to prepare the reserve for repairs and renewals a/c for the 3 years ending 31st December 2014.

శ్రీ గుప్త ప్రతి సంవత్సరం రూ. 10,000 చొప్పున రిపేర్లు నవీకరణల నిమిత్తం రిజర్వు ఉంచుతారు. రిపేర్లు, నవీకరణల నిమిత్తం వాస్తవంగా అయిన ఖర్చులు 2012 సం॥లో రూ. 5,000, 2013 సం॥లో రూ. 8,000 మరియు 2014 సం॥లో రూ. 12,000, 31 వ డిసెంబరు 2014 లో అంతమయ్యే 3 సంవత్సరాలకు రిపేర్లు నవీకరణల ఏర్పాటు ఖాతాను చూపండి.

15. The following is the Trial Balance of Mr. Arun on 31.3.2010.

| Debit balances | Rs. | Credit Balances | Rs. |
|---|---|---|---|
| (1.4.2009) stock | 1,00,000 | Capital | 5,20,000 |
| Wages | 30,000 | Sales | 3,50,000 |
| Salaries | 10,000 | Discount Received | 5,000 |
| Purchases | 1,50,000 | Returns outwards | 5,000 |
| Carriage inwards | 5,000 | Sundry creditors | 60,000 |
| Cash in hand | 50,000 | Loan from Bank | 2,00,000 |
| Cast at bank | 50,500 | Commission Received | 3,000 |
| Buildings | 3,00,000 | Bills payable | 5,000 |
| Returns Inward | 10,000 | Outstanding salaries | 2,000 |
| Office expenses | 9,750 | | |
| Sundry debtors | 1,50,000 | | |
| Rent | 10,000 | | |
| Depreciation | 10,000 | | |
| Travelling expenses | 5,000 | | |
| Machinery | 2,00,000 | | |
| Furniture | 50,000 | | |
| Drawings | 5,000 | | |
| Insurance | 3,000 | | |
| Prepaid Insurance | 500 | | |
| Commission Paid | 750 | | |
| Discount allowed | 250 | | |
| Bad debts | 250 | | |
| | 11,50,000 | | 11,50,000 |

The value of closing stock on Rs. 30,000 you are required to prepare. Trading and profit and loss account for the year ended 31.3.2010 and balance sheet as at that date.

Mr. అరుణ్ యొక్క, 31.3.2010 నాటి అంకణా :

| డెబిట్ నిల్వలు | రూ. | క్రెడిట్ నిల్వలు | రూ. |
|---|---|---|---|
| (1.4.2009) నాటి సరుకు | 1,00,000 | మూలధనం | 5,20,000 |
| వేతనాలు | 30,000 | అమ్మకాలు | 3,50,000 |
| జీతాలు | 10,000 | వచ్చిన డిస్కౌంట్ | 5,000 |
| కొనుగోలు | 1,50,000 | కొనుగోలు వాపసులు | 5,000 |
| కొనుగోలు రవాణా | 5,000 | ఋణదాతలు | 60,000 |

| డెబిట్ నిల్వలు | రూ. | క్రెడిట్ నిల్వలు | రూ. |
|---|---|---|---|
| చేతిలో నగదు | 50,000 | బ్యాంకు నుండి అప్పు | 2,00,000 |
| బ్యాంకులో నగదు | 50,500 | వచ్చిన కమీషన్ | 3,000 |
| భవనాలు | 3,00,000 | చెల్లింపు బిల్లులు | 5,000 |
| అమ్మకాల వాపసులు | 10,000 | చెల్లించవలసిన జీతాలు | 2,000 |
| ఆఫీసు ఖర్చులు | 9,750 | | |
| ఋణగ్రస్తులు | 1,50,000 | | |
| అద్దె | 10,000 | | |
| తరుగుదల | 10,000 | | |
| ప్రయాణపు ఖర్చులు | 5,000 | | |
| యంత్రాలు | 2,00,000 | | |
| ఫర్నీచర్ | 50,000 | | |
| సొంతవాడకాలు | 5,000 | | |
| భీమా | 3,000 | | |
| ముందుగా చెల్లించిన భీమా | 500 | | |
| చెల్లించిన కమీషన్ | 750 | | |
| ఇచ్చిన డిస్కౌంట్ | 250 | | |
| రానిబాకీలు | 250 | | |
| | 11,50,000 | | 11,50,000 |

ముగింపు సరుకు రూ. 30,000 పై వివరాల నుండి 31.3.2010 తో అంతమయ్యే సంవత్సరం నాటికి ముగింపు లెక్కలు తయారు చేయండి.

Or

16\. From the following trial balance of Balaji enterprises as on 31.12.2013. Prepare trading, profit and loss a/c and balance sheet.

| Debit balances | Rs. | Credit balances | Rs. |
|---|---|---|---|
| Miscellaneous expenses | 6,000 | Capital | 64,000 |
| Manufacturing wages | 2,000 | Reserve for bad debts | 1,000 |
| Production expenses | 20,000 | Bills payable | 5,000 |
| Office rent | 4,000 | Sundry creditors | 15,000 |

| Debit balances | Rs. | Credit balances | Rs. |
|---|---|---|---|
| Machinery | 30,000 | Sales | 1,52,000 |
| Furniture | 10,000 | Discount received | 3,000 |
| Insurance premium | 4,000 | | |
| Bills receivable | 4,000 | | |
| Factory rent | 7,000 | | |
| Salaries | 16,000 | | |
| Carriage inwards | 3,000 | | |
| Carriage outwards | 2,000 | | |
| Cast at bank | 8,000 | | |
| Sundry debtors | 25,000 | | |
| Purchases | 76,000 | | |
| Opening stock | 18,000 | | |
| Drawings | 5,000 | | |
| | 2,40,000 | | 2,40,000 |

Adjustments:

(a) The closing stock was valued at Rs. 43,000

(b) Depreciate machinery at 10%

(c) Calculate interest on capital and drawings at 5% each

(d) Outstanding salaries of Rs. 4,000

(e) Prepaid insurance Rs. 1,000

